COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA



ANNAMAYYA DT.

# NEWS LETTER

## GOVERNMENT DEGREE COLLEGE

## RAJAMPETA

JULY 2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF JULY-2025

"NEWS PAPERS ARE THE WORLD'S MIRRORS"



## డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం
ప్రిన్సిపాల్
ప్రధాన సంపాదకులు

శ్రీ యస్.హనుమంతరావు
IQAC కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర ఉపన్యాసకులు

శ్రీ చాన్ బాష
ఆంగ్లోపన్యాసకులు
ఆంగ్ల సంచిక సంపాదకులు

శ్రీ బి.నాగరాజ,
అధ్యాపకులు, తెలుగు విభాగం
తెలుగు సంచిక సంపాదకులు

శ్రీ నరేష్ బెహేరా,
అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం
సాంకేతిక సహకారం

యస్.కె.నాజియా 1stBSc(Maths.Mjr)
ఆర్.ప్రదీప్ 1stBCom(CA)
విద్యార్థి కన్వీనర్

| నెల జులై | సంవత్సరం 2025 |
|---|---|
| **Contents** | **Page No:** |
| 1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర) | 05 |
| 4.విషయ విభాగ వార్తలు | 08 |
| 5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు | - |
| 6. పత్రికా ప్రచురణ వార్తలు | 09 |
| 7.సాహిత్య విభాగం | 10 |

## జూలై 2025 నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్


**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

జూలై నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు , సాహితీ సంబంధ విషయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| జూలై-15 | జూలై-29 |
|---|---|
|   |   |
| **ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం** | **అంతర్జాతీయ పులుల దినోత్సవం** |

# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర


## 02-06-2024 సైబర్ క్రైమ్ పై అవగాహన






కళాశాలలో సైబర్ క్రైమ్ పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ పోలీసు అధికారి విద్యార్థులకు సైబర్ క్రైమ్ ఎన్ని రకాలుగా జరుగుతుందో తెలియజేశారు. మొబైల్ ఫోన్ కు తెలియని లింక్ లు వస్తే వాటిని ఓపెన్ చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.పార్వతి, బి.నాగరాజు మరియు విద్యార్థులు

## 08-07-2025 విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి




విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని రాజంపేట కు చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు వేణుగోపాల్ నాయుడు గారు తెలియజేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్ది ప్రజల్లో విలువలు పెరగాలని కాని విచిత్రంగా విలువలు కొరవడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.పార్వతి, బి.నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## 15-07-2025 విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.







విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు విద్యార్థులకు సూచించారు. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా కడప కు చెందిన వికసిత ఫౌండేషన్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు నైపుణ్యాలకు చెందిన పలు అంశాలలో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ రవిశంకర్ గారు పాల్గొన్నారు.






## మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన





మాదకద్రవ్యాల వినియోగం వలన శారీరక, మానసిక అనారోగ్యాలు తలెత్తుతాయని ప్రిన్సిపాల్ డా.పురుషోత్తం గారు పేర్కొన్నారు. కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ యువత ఎక్కువగా మడక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేంకట నరసయ్య గారు, భాస్కర్ రావు గారు, సుజాతగారితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## 14-07-2025 వికసిత ఫౌండేషన్ అధ్వర్యంలో సాహితీ పోటీలు









యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంకట నరసయ్య గారు, చాన్ బాష గారు, వి.పార్వతి గారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా పలువురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు.

# విషయ విభాగ వార్తలు

## (విషయ విభాగ కార్యకలాపాలు)

**17-07-2025 ఇంగ్లీష్ సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభం**




విద్యార్థులు ఆంగ్లంలో నైపుణ్యం సాధించుటకు ఇంగ్లీష్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించడం జరిగింది. ఈ కోర్సు వలన విద్యార్థులు ఇంగ్లీష్ లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోగలరని ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు సూచించారు.

# పత్రికా ప్రచురణ వార్తలు

## నైపుణ్యాలు మెరుగు పరచుకుంటేనే ఉజ్వల భవిత

**రాజంపేట, న్యూస్‌టుడే:** యువత ఆలోచనలు నైపుణ్యాల వైపు ఉండాలని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం, మన్నూరు సీఐ కుళ్లాయప్ప అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువజన కేంద్రం సహకారంతో వికసిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నైపుణ్యాలు, విజ్ఞానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత నేరాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా చదువుపై దృష్టి సారించాలని.. ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు సుగమం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ వెంకటనరసయ్య, మహిళా సాధికారిత విభాగం కోఆర్డినేటర్ పార్వతి, తెలుగు అధ్యాపకులు నాగరాజు పాల్గొన్నారు.



**విజేతలకు బహుమతులు అందజేస్తున్న మన్నూరు సీఐ కుళ్లాయప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం**

## ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

రాజంపేట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో వికసిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ రవిశంకర్‌రెడ్డి, రాజంపేట సీఐ కుళాయప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత నేరాల వైపు వెళ్లకుండా మంచి జీవితం వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. అనంతరం [illegible] రవిశంకర్‌రెడ్డి, సీఐ కుళాయప్ప మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటనరసయ్య, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అధికారులు**

**సాక్షి**

## నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉపాధి అవకాశాలు

- ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం
- విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, బహుమతుల ప్రదానం

**రాజంపేట టౌన్ :** విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పురుషోత్తం, మన్నూరు సీఐ కుళ్లాయప్ప, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ రవి శంకర్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం (మై భారత్) సహకారంతో వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్యాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు తాము ఎంచుకున్న చదువు, కోర్సుల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రానున్నది డిజిటల్ యుగమని విద్యార్థులు అందుకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సమయం వృథా చేసుకొని కాలేజీ జీవితాన్ని కాలక్షేపంలా గడిపేస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. డిగ్రీ ఫైనలియర్ చదివే విద్యార్థులు మరో నాలుగైదు సంవత్సరాల్లో జీవితంలో స్థిరపడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పీజీలో సీటు సాధించేందుకు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. చదువుకునేంత వరకు తల్లిదండ్రులను డబ్బులు అడిగినా పర్వాలేదని, చదువు పూర్తయ్యాక తల్లిదండ్రులపై ఆధారపడకుండా జీవించాలని సూచించారు. చదువు పూర్తయిన మరుసటి రోజు నుంచే ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వెతుకులాట ప్రారంభించాలని తెలిపారు. తొలుత కొద్దిపాటి వేతనం, సంపాదనతో ఉద్యోగం కాని ఉపాధి అవకాశం కాని దొరకవచ్చని అయితే వేతనం లేక సంపాదన తక్కువ అని వచ్చిన అవకాశాలను మాత్రం వదులుకోవద్దని తెలిపారు. ఇదిలావుంటే ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటనరసయ్య, వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి, మహిళా విభాగం కో-ఆర్డినేటర్ పార్వతి, తెలుగు అధ్యాపకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**రాజంపేట టౌన్: విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం**



**సిద్దవటం: నైపుణ్య అభివృద్ధి ఆవశ్యకతను తెలియజేస్తున్న ప్రిన్సిపల్ సమీర్ బాషా**

**రాబోయే కాలమంతా డిజిటల్‌మయమే**

**సిద్దవటం :** మండలంలోని భాకరాపేట వద్ద ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సమీర్ బాషా మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమేకాదు, వృత్తి నైపుణ్యాలను కూడా పొందాలన్నారు. ఆటోమోటివ్, రిటైల్ వంటి ఒకేషనల్ కోర్స్ ద్వారా విద్యార్థులు చిన్న వయస్సులోనే ప్రాక్టికల్ నాలెడ్జ్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సంపాదిస్తారన్నారు. రాబోవు రోజుల్లో ఏ1, (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), రోబోటిక్, డిజిటల్ టెక్నాలజీ కారణంగా వ్యాపారాలు, ఉద్యోగాలు మారిపోతున్నాయి కాబట్టి ప్రతి విద్యార్థి ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని జీవనోపాధిని పటిష్ఠం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు యూనస్, రవిశంకర్, పోతులూరయ్యలు మాట్లాడుతూ చైనాలో తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి నైపుణ్యాలతో పెంచుతారని, 10 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికీ పిల్లలు వాళ్ల కాళ్ల మీద వారు నిలబడే విధంగా వారిని తీర్చి దిద్దుతారన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్స్ షేక్ మౌలాలి, హేమంత్, ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, సిరాజుల్లా, నరసింహులు, రమణయ్య, రాజమ్మ, పరమేశ్వరి సుమతి, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

16/07/2025 | Rajampet | Page : 11
Source : https://epaper.sakshi.com/

## సైబర్ వలకు చిక్కితే ఖాతా ఖాళీ

**'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** నేటి సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటోందని.. బ్యాంకుతో సంబంధం లేకుండా ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తున్నారని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా లేకపోతే సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని రాజంపేట మన్నూరు సీఐ కుళ్లాయప్ప తెలిపారు. రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పలు విషయాలను వెల్లడించారు.

★ ఫోన్ ఉపయోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసే వీలుంటుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఖాతా వివరాలు చెప్పాలని అడిగితే స్పందించవద్దన్నారు. ఒకవేళ సమాచారం చెప్పి మోసం జరిగినట్లు తేలితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గంటలోపే 1930, 112 నంబర్లకు ఫిర్యాదు చేస్తే నగదు రికవరీ చేసేందుకు వీలుంటుందన్నారు.

★ యువత సామాజిక మాధ్యమాల్లో కుటుంబ సభ్యుల వివరాలు, వారి చిత్రాలు, ఫోన్ నంబర్లు పంచుకోవడం కారణంగా కొందరు సైబర్ నేరగాళ్లు వారి ఫొటోలతో మార్ఫింగ్ చేసి పోస్టు చేసి బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలు బయటకు చెప్పుకోలేక కొంత మంది బాధితులు ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారన్నారు. అనంతరం పలువురు విద్యార్థుల సందేహాలకు సీఐ సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పురుషోత్తం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు**

**ఫోన్లకు వచ్చే లింకులపై అప్రమత్తంగా ఉంటాం**



ఫోన్లకు వచ్చే వివిధ లింకులు క్లిక్ చేస్తే చరవాణి హ్యాక్ చేసే అవకాశం ఉంటుందని తెలుసుకున్నా. బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు ఎలా స్వాహా చేస్తారో తెలిసింది. ఆ సమయంలో ఏం జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎవరికి ఫిర్యాదు చేయాలని తెలుసుకున్నా. - **సుబ్రహ్మణ్యం, డిగ్రీ విద్యార్థి, రాజంపేట**



**అవగాహన కల్పిస్తున్న సీఐ కుళ్లాయప్ప, చిత్రంలో ప్రిన్సిపల్ పురుషోత్తం**

**మహిళలు అప్రమత్తంగా ఉండాలి**



ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారానే ఎక్కువ ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. ఇప్పటికే చాలా సార్లు కొందరు మహిళలు తమ సెల్‌ఫోన్లకు వచ్చే గుర్తు తెలియని కాల్స్ ఆన్సర్ చేసి మాట్లాడటంతో సమస్యలు వస్తున్నాయి. ఒకవేళ వారితో మాట్లాడిన వారు అడిగిన ఓటీపీలు చెప్పడం, బ్యాంకు ఖాతా నెంబర్లు చెప్పడంతోనే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయి. మనం సరదాకు చేసే కొన్ని డేటింగ్‌లు కూడా ఇలాంటి ప్రమాదాలకు గురి చేస్తాయి. మహిళలు, ముదసలి వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. - **ప్రశాంతి, డిగ్రీ విద్యార్థిని**

**చాలా మందికి ఉపయోగకరం**



సైబర్ నేరాలపై ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం వల్ల ఎన్నో విషయాలు తెలుసుకున్నా. నేటి యువతకు అవగాహన లేక మోసాలకు గురవుతున్నారు. నేను ఈ కార్యక్రమం ద్వారా తెలిసిన విషయాలను మా స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తా. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసే వారితో మాట్లాడకుండా వదిలేయడం, ఓటీపీలు చెప్పాలని అడిగితే వెంటనే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలనే విషయం తెలుసుకున్నా. - **వినయ్, డిగ్రీ విద్యార్థి**

## WORLD YOUTH SKILLS DAY JULY-15

**- U.Aravin, 3rd BA HEP and**
**- V.Venkata Ramana , 3rd BA HEP**




In 2014 the United nations General Assembly Declared world youth skills Day, to Celebrate the strategic importance of equipping young people with skills for employment, decent work and entrepreneurship. 15th july 2025 marks the 10th anniversary since World Youth Skills Day(WYSD). This year's theme focuses on Youth Empowerment Through AI and digital skills.

As the forth industrial Revolution Revolution reshapes economies through Artificial Intelligence (AI) Technical and Vocational Education and Training(TVET) must evolve to equip youth with future-ready skills. AI is transforming how we live, learn and work-but it also poses serious risks if not implemented equitably.

On World Youth Skill Day, Let us come together to recognize the power of young people as drivers of change – and commit equipping them with AI and digital skills to tackle today's challenges and shape a more peaceful, inclusive, and sustainable future.

# INTERNATIONAL TIGERS DAY: JULY-29

**-Ch. Rajesh**

**3rd BA HEP**



Celebrated annually on 29th is a crucial event for Raising Awareness about tiger. Conservation and the urgent need to protect these magnificent Animals. It highlights the threats tigers face, Like habitat less and poaching and emphasizes the impotance of their role in maintaining healthy, eco systems. The day Also acknowledges the efforts of conservationists and Organizations workinging to safe geared tiger Popolations.

## Ecosystem balance

Tigers as apex predators play a vital Role in maintaining the hearth and balance of Eco system. Their presence indicates thieving environment and their decline can have cascading effects on other Species.

## Global collaborations

The day fosters international Cooperation and collaboration among countries to address the challenges of tiger conseration and ensure a future where tigers thrive. It was created in 2010 at the saint purs bung Tiger Summit in Russia by Vladimir Putin, who has made it is mission to save the Amor Tiger.